ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేది: 28.08.2026 సమయం. 18.10 గంటలు

ముఖ్యాంశాలు

1. కర్నాటకలోని దేవదుర్గ బంగారం , రాగి బ్లాక్‌లో ఖనిజ అన్వేషణ పనులను వేగవంతం చేయాలని సింగరేణి అధికారులను ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఆదేశించారు.

2. విదేశాల్లో ఉన్నత విద్యను అభ్యసించేందుకు మహాత్మా జ్యోతిబా ఫూలే ఓవర్సీస్ విద్యానిధి పథకానికి సెప్టెంబర్ 1 నుంచి దరఖాస్తులు స్వీకరించనున్నట్టు ప్రభుత్వం ప్రకటించింది.

3. హైదరాబాద్ జిల్లా పరిధిలో లాటరీ పద్ధతి ద్వారా 480 ఇందిరమ్మ ఇ ళ్లను మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఈ ఉదయం లబ్దిదారులకు కేటాయించారు.

4. అమెరికాలో జరిగిన గ్రాండ్ చెస్ టూర్ టైటిల్‌ను గెలుచుకున్న భారత చెస్ గ్రాండ్ మాస్టర్ ప్రజ్ఞానందను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభినందించారు.

భట్టి

కర్నాటకలోని దేవదుర్గ బంగారం , రాగి బ్లాక్‌లో ఖనిజ అన్వేషణ పనులను వేగవంతం చేయాలని సింగరేణి అధికారులను ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఆదేశించారు. సింగరేణి వేలంలో దక్కించుకున్న ఈ బ్లాక్ హట్టి గోల్డ్ మైన్స్‌కు సమీపంలో ఉండటం గొప్ప అవకాశమని పేర్కొన్న ఆయన , హట్టి సంస్థ సాంకేతిక అనుభవాన్ని వినియోగించుకుని ఆధునిక పద్ధతులతో అన్వేషణను వేగవంతం చేయాలని సూచించారు. ఆశాజనక ఫలితాలు వచ్చిన వెంటనే తదుపరి దశ కోసం ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేయాలని, దేవదుర్గలో సింగరేణి సైట్ కార్యాలయాన్ని త్వరలో ప్రారంభించేందుకు ఏర్పాట్లు పూర్తి చేయాలని సీఎండీని ఆదేశించారు.

డెస్క్

ఓవర్సీస్

విదేశాల్లో ఉన్నత విద్యను అభ్యసించే బీసీ , ఈబీసీ విద్యార్థుల నుంచి మహాత్మా జ్యోతిబా ఫూలే ఓవర్సీస్ విద్యానిధి పథకానికి సెప్టెంబర్ 1 నుంచి దరఖాస్తులు స్వీకరించనున్నట్టు తెలంగాణ ప్రభుత్వం ప్రకటించింది. ఈ విడతలో 250 మంది బీసీ, 100 మంది ఈబీసీ విద్యార్థులు కలిపి మొత్తం 350 మందిని ఎంపిక చేయనున్నారు. కుటుంబ వార్షిక ఆదాయం 5 లక్షల లోపు ఉండాలని , వయస్సు 35 ఏళ్లు మించకూడదని , గ్రాడ్యుయేషన్‌లో 60 శాతం మార్కులతోపాటు GRE, TOEFL లేదా IELTS స్కోర్లు తప్పనిసరి అని బీసీ సంక్షేమ శాఖ కమిషనర్ బాలమయాదేవి తెలిపారు.

డెస్క్

**ఇందిరమ్మ ఇళ్లు**

హైదరాబాద్ జిల్లా పరిధిలో లాటరీ పద్ధతి ద్వారా 480 ఇందిరమ్మ ఇ ళ్లను మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఈ ఉదయం కేటాయించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, కులమతాలు, రాజకీయాలకు అతీతంగా , ఎలాంటి మధ్యవర్తుల ప్రమేయం లేకుండా అర్హులకే ఇళ్లను అందజేస్తున్నామని స్పష్టం చేశారు. CURE ప్రాజెక్ట్ కింద మొత్తం లక్ష ఇ ళ్లను మంజూరు చేశామని , తొలిదశలో 20 నియోజకవర్గాల్లో ఈ ప్రక్రియ ముమ్మరంగా సాగుతోందని తెలిపారు. 50 నుంచి 60 లక్షల రూపాయల విలువైన భూమిలో , లిఫ్ట్ సౌకర్యంతో కూడిన బహుళ అంతస్తుల ఫ్లాట్లను ఉచిత రిజిస్ట్రేషన్‌తో మహిళల పేరు మీదే అందిస్తున్నట్లు వెల్లడించారు.

PTC, HYD

విషెస్

అమెరికాలోని సెయింట్ లూయిస్‌లో జరిగిన గ్రాండ్ చెస్ టూర్ టైటిల్‌ను సొంతం చేసుకుని చరిత్ర సృష్టించిన భారత చెస్ గ్రాండ్ మాస్టర్ ఆర్. ప్రజ్ఞానందకు ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి అభినందనలు తెలిపారు. అంతర్జాతీయ వేదికలపై భారత ఖ్యాతిని మరోసారి చాటిచెప్పిన ఈ విజయం ప్రతి పౌరుడు గర్వించదగ్గదని

ముఖ్యమంత్రి కొనియాడారు. ప్రజ్ఞానంద విజయం యువతకు , క్రీడాకారులకు స్ఫూర్తిదాయకమని పేర్కొన్న ఆయన, భవిష్యత్తులో మరిన్ని అద్భుత విజయాలు సాధించి దేశానికి కీర్తి తీసుకురావాలని ఆకాంక్షించారు.

డెస్క్

వనపర్తి జిల్లా

ప్రజలు తమ సమస్యల పై సోషల్ మీడియా ద్వారా ఫిర్యాదు చేసినా .. పరిష్కరించాలని పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణా రావు అధికారులను ఆదేశించారు. ఈ రోజు వనపర్తి జిల్లా పానగల్ లో నిర్వహించిన గ్రామ సభ లో మంత్రి పాల్గొని గత రెండున్నర సంవత్సరాలుగా మండల ప్రజలు ప్రభుత్వ కార్యాలయాలకు సమర్పించిన ఫిర్యాదులు, అర్జీల పై సమీక్షించారు.

పీటీసీ వనపర్తి

**మంత్రి దామోదర**

సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ ఏరియా ఆస్పత్రిలో డ్యూటీ డాక్టర్ల గైర్హాజరు పై మంత్రి దామోదర్ రాజనర్సింహ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు . బాధ్యులపై తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఆసుపత్రిలో సమస్యలు, రోగుల ఫిర్యాదులపై సంగారెడ్డి జిల్లా కలెక్టర్ , వైద్య ఆరోగ్యశాఖ ముఖ్య కార్యదర్శి

క్రిస్టినా జెడ్ చోంగ్తు  తో మాట్లాడారు. జహీరాబాద్ ఏరియా ఆస్పత్రి లో జరిగిన ఘటన పై విచారణకు ఆదేశించారు.

పీటీసీ సంగారెడ్డి

కొండా

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి వరుసగా మూడోసారి రాఖీ కట్టినట్లు మంత్రి కొండా సురేఖ తెలిపారు. రాఖీ పండుగ సందర్భంగా జూబ్లీహిల్స్‌లోని తన నివాసంలో మీడియాతో మాట్లాడిన మంత్రి   ,  కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రతి సంవత్సరం ముఖ్యమంత్రికి , వారి మనవడికి రాఖీ కడుతున్నట్లు వెల్లడించారు. ముఖ్యమంత్రిపై రాష్ట్రంలోని ఆడపడుచులందరి దీవెనలు ఉండాలని  , తెలంగాణను మరింత అభివృద్ధి పథంలో నడిపించేందుకు ఆయనకు శక్తి యుక్తులు కలగాలని ఆకాంక్షించారు.

డెస్క్

**బండి సంజయ్**

అన్నాచెల్లెళ్లు,  అక్కాతమ్ముళ్ల మధ్యన ప్రేమానురాగాలకు  ,  ఆత్మీయ బంధానికి రక్షాబంధన్ పండుగ ప్రతీక అని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. కరీంనగర్  లోని  చైతన్య పురిలో బండి సంజయ్   కి ఆయన సోదరి శైలజ రాఖీ కట్టారు.

పీటీసీ, కరీంనగర్

సీతక్క

రాష్ట్రవ్యాప్తంగా 22 జిల్లాల్లో నిర్మిస్తున్న ఇందిరా మహిళా శక్తి భవనాల పనులు ముగింపు దశకు చేరుకున్నాయి , త్వరలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా వీటిని ప్రారంభించనున్నారు. మహిళా సంఘాలకు ఉపాధి , శిక్షణ, వ్యాపారాభివృద్ధి, మార్కెటింగ్ అవకాశాలు కల్పించేందుకు 110 కోట్ల రూపాయలతో సెర్ప్ ఆధ్వర్యంలో వీటిని నిర్మిస్తున్నారు. ఈ భవనాల్లో సమావేశ మందిరాలు , శిక్షణా కేంద్రాలు , వన్ స్టాప్ ఫెసిలిటీ సెంటర్లు , ఓపెన్ ఎయిర్ యాంఫీ థియేటర్ వంటి ఆధునిక సదుపాయాలు ఉంటాయి.

డెస్క్

కుమార్

సింగరేణి కార్మికుల కష్టార్జితాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం వృథా చేస్తోందని బిజెపి ఎస్సీ మోర్చా జాతీయ కార్యదర్శి ఎస్. కుమార్ విమర్శించారు. ఈరోజు బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడిన ఆయన , గత ప్రభుత్వం సింగరేణి నుంచి 20వేల కోట్ల రూపాయలు దారిమళ్లించగా , రేవంత్ రెడ్డి ప్రభుత్వ హయాంలో బకాయిల దోపిడీ 55వేల కోట్ల రూపాయలకు చేరిందని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వ సహకారంతో సింగరేణికి 1.95 లక్షల కోట్ల వ్యాపార అవకాశాలు చేకూరాయని, నైనీ కోల్ బ్లాక్, తాడిచెర్ల, కోయగూడెం బ్లాక్-3 వంటి అంశాల్లో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి చొరవ చూపారని పేర్కొన్నారు.

డెస్క్

కోడెలు

ప్రముఖ పుణ్యక్షేత్రం   వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారికీ  భక్తులు అనారోగ్యంతో, పసిప్రాయంతో  ఉన్న కోడెలు   సమర్పించవద్దని   ఆలయ ఈవో రమాదేవి చెప్పారు. గోశాలలో ఇటీవల ఐదు కోడెలు మృతి చెందిన నేపథ్యంలో ఆమె మాట్లాడుతూ.....

బైట్: రమాదేవీ

పీటీసీ రాజన్న సిరిసిల్ల

సర్టిఫికెట్లు

ఎస్ఎస్సీ పబ్లిక్ పరీక్షలు మార్చి-2026   ,  ఎస్ఎస్సీ అడ్వాన్స్డ్ సప్లిమెంటరీ పరీక్షలు జూన్-2026కు సంబంధించిన ఒరిజినల్ సర్టిఫికెట్లను రాష్ట్రవ్యాప్తంగా అన్ని పాఠశాలలకు ఆగస్టు 29న పంపిణీ చేయనున్నట్టు డైరెక్టర్ ఆఫ్ గవర్నమెంట్ ఎగ్జామినేషన్స్ ప్రకటించారు. ఉత్తీర్ణులైన విద్యార్థులు తమ ఒరిజినల్ సర్టిఫికెట్లను సంబంధిత హెడ్ మాస్టర్ల నుంచి నేరుగా పొందవచ్చని పేర్కొన్నారు.

డెస్క్

వాతావరణం

వచ్చే ఏడు రోజుల పాటు రాష్ట్రవ్యాప్తంగా తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. హైదరాబాద్‌లో సాయంత్రం లేదా రాత్రి వేళల్లో కొన్ని ప్రాంతాల్లో తేలికపాటి వర్షం కురిసే అవకాశం ఉందని తెలియజేసింది.

డెస్క్

**సామాజిక భద్రతా పింఛన్లు**

అర్హులైన ప్రతి ఒక్కరూ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన చేయూత సామాజిక భద్రతా పింఛన్ల కోసం ఈ నెల 31వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని జనగామ జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా కోరారు.

పీటీసీ, జనగామ

**కలెక్టర్ హైమావతి**

చేయూత పథకం కింద కొత్త సామాజిక భద్రతా ఫించన్ ల కోసం ఈనెల 31వ తేదీ లోగా దరఖాస్తు చేసుకోవాలని సిద్దిపేట జిల్లా కలెక్టర్ హైమావతి కోరారు. ఈరోజు కొత్త పెన్షన్లకు సంబంధించిన గోడపత్రికను ఆవిష్కరించారు.

పీటీసీ, సిద్దిపేట

**అదనపు కలెక్టర్ పాండు**

చేయూత పింఛన్ల పథకం –2026 పోస్టర్, బ్యానర్, కరపత్రాలను ఈ రోజు సంగారెడ్డి కలెక్టరేట్‌లో అదనపు కలెక్టర్ పాండు ఆవిష్కరించారు.

PTC, SANGAREDDY

ఆది శ్రీనివాస్

ప్రతి కుటుంబానికి సొంత ఇల్లు లక్ష్యంగా ఇందిరమ్మ ఇండ్ల పథకం అమలు చేస్తున్నట్లు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ తెలిపారు. రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడలో ఇందిరమ్మ ఇళ్ల గృహ ప్రవేశ కార్యక్రమం ఈరోజు నిర్వహించగా.. ఆది శ్రీనివాస్ లబ్ధిదారులకు నూతన వస్త్రాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

పీటీసీ సిరిసిల్ల

**రక్షాబంధన్ వేడుకలు**

రక్షాబంధన్ పర్వదినాన్ని పురస్కరించుకొని సూర్యాపేట జిల్లాలోని చిల్డ్రన్ హోమ్ విద్యార్థులు జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ తో కలిసి రక్షాబంధన్ వేడుకలను జరుపుకున్నారు.

పీటీసీ, నల్లగొండ

**అమృత్ 2.0 పథకం**

ప్రజలకు నిరంతరాయంగా తాగునీరు అందేలా చర్యలు తీసుకోవాలని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అధికారులను ఆదేశించారు. చెన్నూర్ పట్టణంలో అమృత్ 2.0 పథకం కింద కొనసాగుతున్న నీటి ట్యాంక్ , పైప్‌లైన్ పనులను ఆయన పరిశీలించారు.

పీటీసీ, మంచిర్యాల

హెచ్ఆర్సీ

గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్‌లో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌గా పనిచేసి పదవీ విరమణ పొందిన ఉద్యోగికి వేతనం ఏడాదికిపైగా ఆలస్యంగా చెల్లించడంతో , ఫారమ్-16 అందక ఆదాయపు పన్ను శాఖ నోటీసులు వచ్చాయన్న ఫిర్యాదుపై నమోదైన కేసును మానవ హక్కుల కమిషన్ విచారించింది. సర్వీసు రికార్డుల బదిలీలో జాప్యంపై ఇంజనీర్-ఇన్-చీఫ్, GWMC కమిషనర్‌ల నిర్లక్ష్యాన్ని కమిషన్ చైర్‌పర్సన్ జస్టిస్ షమీమ్ అక్తర్ ఎత్తిచూపారు.

డెస్క్